వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

హిందూ యువతి, ముస్లిం పురుషుడు చేసుకున్న వివాహం చెల్లదు (ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం కూడా చెల్లనేరదు) - మధ్యప్రదేశ్ హై కోర్టు సంచలనాత్మక తీర్పు

నెల్లూరు ఎమ్మెల్యే నారాయణను కలిసిన టీడీపీ నాయకులు రాంబాబు



వైభవంగా కనకదుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు

# అండగా ఉంటాం..అధైర్య పడొద్దు



పోరుమామిళ్ల, జూన్ 7 ప్రభాతవార్త : వైసీపీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు , మీకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనికార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామని ఎవరూ అధైర్య పడవద్దని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలలోగెలుపు, ఓటములు సహజమే అన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్.జగన్ వెంట నడవాల్సిన తరుణమిది అన్నారు. నియోజకవర్గంలో పార్టీకి ఓట్లు వేసి ఎమ్మెల్యే సుధను గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు అధికారం చేపట్టిన వారు అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలని లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.

బద్వేలు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నియోజకవర్గంలో ఎవరికీ ఇబ్బందులు జరిగినాతాను , తన కుమారుడు ఆదిత్య, ఎమె ్మల్యే సుధ, రమణారెడ్డిలు పూర్తిస్థాయిలో అండగా ఉంటారని తెలిపారు.

# రాయచోటికి అమాత్య పదవి దక్కుతుందా

## బాబు క్యాబినేట్‌లో రాముడికి చోటు లభించేనా ..?

కడప, జూన్ 07, ప్రభాతవార్త బ్యూరోః

ఈసారైనా అమాత్య పదవి రాయచోటిని వరిస్తుందా అని చర్చినీయాంశంగా మారింది. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రాయచోటికి మంత్రి పదవి దక్కలేదు. ఏపార్టీ అధికారంలో ఉన్నా రాయచోటికి మాత్రం రిక్తహస్తం చూపిస్తున్నారు. ఈక్రమంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి స్థానం కల్పిస్తారా అన్న దానిపై

రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చజరుగుతోంది. పార్టీ ఆవిర్భావం నుంచి తెదేపాలో ఒక వెలుగు వెలిగిన మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడికి కూడా మంత్రి పదవి విషయంలో నిరాసే మిగిలింది. 2004లో డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జమనాలో కూడా అయినా కూడా రాయచోటి వాసులకు మంత్రి పదవి విషయంలో అసంతప్తే మిగిల్చారు. రాయచోటికి జిల్లాలోనే ఓ ప్రత్యేక స్థానం ఉంది. ముస్లిం మైనారిటీలు అధికంగా ఉండే

ఈనియోజకవర్గంలో పార్టీల కంటే కూడా రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్నే ఎక్కువగా ఆదరించారు. ఆయన మరణానంతరం తనయుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్సార్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఫలితంగా శ్రీకాంత్‌రెడ్డి, నాలుగుసార్లు రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయినప్పటికి మంత్రి వర్గంలో ఈనియోజకవర్గానికి చోటు లభించలేదు. కడప, రైల్వేకోడూరు నియోజకవర్గాల నుంచి

మొదటిసారి గెలిచిన వారికి గతంలో మంత్రి పదవులు



లభించాయి. వైసీపీ కంచుకోటనురాయచోటి బద్దలు కొట్టి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచిన శ్రీకాంత్‌రెడ్డిపై విజయం సాధించి రికార్డు సష్టించారు. రాష్ట్రమంతా తెదేపా గాలి వీచినప్పటికి ఇక్కడ మాత్రం ఆప్రభావం పెద్ద గా కనిపించలేదు.

రాముడు ఇమేజ్‌తో పాటు ని ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేతల సహకారంతో విజయ బాహుటా ఎగురవేశారు

అనూహ్యంగా టిక్కెట్ దక్కించుకున్న రాముడు వీరోచిత

పోరాటం చేసి చిరస్మరవిజయాన్ని సొంతం చేసుకున్నాడు. పులివెందుల తరువాత వైసీపీకి రెండవసీటుగా చెప్పుకునే రాయచోటిలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ రాముడు అపూర్వ విజయాన్ని అందుకున్నారు. పార్టీ కోసం అహర్నిశలు కషిచేస్తున్న యువనేత రాముడికి మంత్రి పదవి ఇస్తే స్థానికంగా మరింత పట్టు నిలుపుకోవడంతో పాటు జిల్లాలో కూడా తెదేపాకు ముందు ముందు మంచి ఫలితాలు వస్తాయని పార్టీ శ్రేణులు

భావిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో మూడింటిలో తెదేపా విజయం సాధించింది. పీలేరు నుంచి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి రాయచోటి నుంచి రాంప్రసాద్‌రెడ్డి గెలుపొందగా మదనపల్లెలో మైనారిటీ అభ్యర్థి షాజహాన్‌బాషా, విజయం సాధించారు. ఈక్రమంలో పీలేరు లేదా రాయచోటికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని ఆపార్టీ వర్గాలో జరుగుతుంది

# తెలుగుదేశం పార్టీలోకి మేడా మల్లికార్జున్ రెడ్డి ?

రాజంపేట అర్బన్, జూన్7 ప్రభాతవార్త



రాజంపేట మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. శుక్రవారం రాజంపేటలో పెద్ద ఎత్తున మేడ మల్లికార్జున్రెడ్డి బ్యానర్లు వెలిశాయి. ఈనెల 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్రంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచిన జనసేన అని పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ మేడ మల్లికార్జున్ రెడ్డి బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తెరవెనుక మద్దతు ప్రకటించారు. ఆయన వర్గీయులు నియోజకవర్గ వ్యాప్తంగా చాలావరకు తెలుగుదేశం పార్టీ గెలుపుకు పనిచేశారు. వైయస్సార్ పార్టీలో శాసనసభ్యులుగా ఉన్న చివరి నిమిషంలో జగన్ టికెట్ నిరాకరించడంతో అప్పటినుంచి ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఎన్నికల ముందే మల్లికార్జున్ రెడ్డి సోదరుడు మేడా రఘునాథరెడ్డికి వైసిపి రాజ్యసభకు ఎంపిక అయిన విషయం తెలిసిందే. దీంతో మల్లికార్జున్ రెడ్డి బహిరంగంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించలేదు. అయితే అధినాయకత్వంతోను, అలాగే ముఖ్య నేతలతో మేడా టచ్ లో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డితో కూడా మేడాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఎన్నికలు ముగియడం, చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో బ్యానర్లు ఏర్పాటు చేసి మేడా శుభాకాంక్షలు తెలపడం ప్రజల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది. టీడీపి లో చేరే వుద్దేశ్యం లేకపోతే చంద్రబాబుకు శుభాకాంక్షలు ఎందుకు తెలుపుతారని ఆయన వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా మేడా గత మూడు నెలలుగా వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఎన్నికల ముందే తెలుగు దేశంలో శాసనసభ్యునిగా ఉంటూ చివరి నిమిషంలో వైసీపీలో చేరిన విషయం తెలిసిందే. త్వరలోనే మేడా కార్యాచరణ ప్రకటిస్తారని తెలిసింది.

# రాష్ట్రన్ని జగన్, ఎమ్మెల్యేలు సర్వనాశనం చేశారు

## - టీడీపీ రాష్ట్రష పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని కడప జిల్లాను జగన్ ఉద్దరిస్తారని 2019లో ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని, కడప జిల్లాను జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు సర్వనాశనం చేశారని టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించకపోగా వైసీపీ పాలనలో ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని వెలికి తీసి కబ్జా రాయుళ్ల తాట తీస్తామని ఆయన హెచ్చరించారు. రెండు సార్లు గెలిచిన అంజాద్ బాషా అరాచకం చేశారే తప్ప అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. భూ కబ్జాదారులు, గంజాయి మాఫియా, గూండాలు, రౌడీలు జిల్లా విడిచి వెళ్లాలని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు జగన్ నెరవేర్చలేదని, నీటిపారుదల ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేశారని, నవగ్రహాల పేరుతో ప్రజలను నవ మోసాలు చేశారని మండిపడ్డారు. ప్రజాభిమానం కోల్పోయిన జగన్‌కు జరిగిన ఎన్నికల్లో 11 స్థానాలు ఇచ్చి ప్రజలు పంగనామాలు పెట్టారన్నారు. ఎమ్మెల్యే తమ్ముడు పోలీసు స్టేషన్‌లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు ఇలాగే బుద్ధి చెబుతారన్నారు. కడప నగరాన్ని సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రవీంద్రనగర్ బుగ్గవంకపై వంతెనను త్వరలో నిర్మిస్తామని చెప్పాఉ. నగరంలో క్రైం తగ్గించే విధంగా అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అవసరమైతే దాతల నుంచి సహాయం స్వీకరిస్తామన్నారు. తమను ఎంతో ఆదరించి ఓట్లు వేసిన ఓటర్లకు ఎమ్మెల్యే మాధవిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్డీయే మోడీ ఎంపికతో

# రాజంపేటలో సంబరాలు

రాజంపేట అర్బన్, జూన్7 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ ని ఎన్డీఏ కన్వీనర్ గా ఎన్నుకోవడంతో రాజంపేటలో బిజెపి నేతలు సంబరాలు నిర్వహించారు. మన్నూరు లోని బిజెపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయం కు బీజేపీ నాయకులూ, కార్యకర్తలు భారీగా చేరుకొని బాణాసంచా కాల్చి సంబరాలు జరువుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అద్భుతమైన మెజారిటీతో రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి చిరస్మరణీయ విజయాన్ని ఇచ్చారని కొనియాడారు. గతంలో కంటే బీజేపీకి ఓట్లశాతం బాగ పెరిగిందని అన్నారు. బీజేపీ పార్టీ రాబోయేరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి ఇంకా మెరుగైన ఫలితాలను సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శులు సమ్మెట నరేంద్ర రాజు, తోట ధీరజ్ కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ డా. ఆరిగే రామ్ ప్రసాద్, జిల్లా మహిళా మోర్చా అధ్యాక్షురాలు సునీతా నారాయణవర్మ, పట్టణ అధ్యక్షుడు గుణవర్మ, వెంకటేశ్వరరావు, తోట రామయ్య, నాగేశ్వరరావు, బీజేవైఎం నాయకులు మల్లికార్జున రాజు, పెన్నిడి రాజు, తిరుమలేష్, చిన్నా, రాఘవ, హరి, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలించిన ఎన్ఎంసి కమిటీ

మదనపల్లెక్రైం, జూన్ 7 ప్రభాతవార్త :

మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఎన్ఎంసి కమిటీ శుక్రవారం పరిశీలించారు. కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్. కిరీటీ, డాక్టర్ రమాదేవిలు కళాశాల ప్రిన్సిపాల్ జమున, మెడికల్ సూపరింటెండెంట్ ఎంఎస్.రాజులతో కలిసి అన్ని వార్డులు, ల్యాబ్, ఫార్మసీతో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిఎంఈ ఆదేశాల మేరకు ఫ్రీ ఎన్ఎంసి ఇన్‌స్పెక్షన్ చేయటం జరిగిందన్నారు. త్వరలో ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం రానుండటతో ముందుజాగ్రత్తగా నిర్మాణ పనులను పరిశీలించి లోటుపాటులను గుర్తించటం జరిగిందన్నారు. ఇంకా చేయాల్సిన పనులకు సంబంధించి అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వటంతో పాటు, డిఎంఈ అధికారులకు పూర్తి నివేదిక అందజేస్తామన్నారు. వారి వెంట వైస్ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ డాక్టర్ బాబు, అధ్యాపకులు, వైద్యులు పాల్గొన్నారు.



# కడప స్టీల్‌ప్లాంటు ఏర్పాటయ్యేనా?

వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త ః

రాష్ట్ర విభజన సందర్భంగా ప్రకటించిన కడప జిల్లాలో స్టీల్‌ప్లాంటు ఇప్పటికైనా ఏర్పాటయ్యేనా? అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంగట్లో ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుంది కడప జిల్లాలోని నిరుద్యోగ యువత పరిస్థితి అన్నారు. జిఆల్లలో నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న




# ప్రజా తీర్పును శిరసావహిస్తా వరదకు శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జూన్ 07, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని ప్రొద్దుటూరునియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజుల రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలోఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సర్వసాధారణమని తెలుగుదేశం పార్టీ అధినేత ఇచ్చిన హామీలను నమ్మి ఆ పార్టీని గెలిపించి ఉండవచ్చు అనితెలిపారు.





## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి యూనియన్ నాయకులు కమీషనర్‌కు వినతి



మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :
మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి ఆద్వర్యంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సురేష్‌కుమార్ కమీషనర్ ప్రమీలకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటిలో పారిశుద్ధ్యకార్మికులకు సంబంధించి ఈఫిఎఫ్, ఈఎస్‌ఐ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కరోనా సమయంలో తీసుకొన్న కార్మికులను అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలన్నారు. స్వీపర్లకు పెండింగ్‌లోని వేతనాలు చెల్లించాలన్నారు. రిటైర్డు అయిన అవుట్‌సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. మృతి చెందిన కార్మికులు కుటుంబసభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు. అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు, వాసు, వృద్విరాజ్, ఓబులేష్, లోకేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు



మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :
ఆర్టీసి ఆధాయానికి విశేషంగా కృషిచేసిన ఆదర్శ ఉద్యోగులకు ప్రసంశాపత్రంతో పాటు నగదు బహుమతి అందించినట్లు వన్ డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం డిపో ప్రాంగణంలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. మేనెలలో ప్రతిభ కనపరచిన ఉద్యోగులకు నగదు బహుమతి అందజేశారు. ఈసందర్బంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసి ఆదాయానికి ప్రతి ఉద్యోగి చిత్తశుద్దితో పనిచేయాలన్నారు.

## ప్రహారీగోడ కూల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు కేసు నమోదు చేసిన రెండవ పట్టణ పోలీసులు



మదనపల్లెక్రైం, జూన్ 7 ప్రభాతవార్త :
ప్రహారీగోడ కూల్చివేతపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో చోటుచేసుకుంది. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ పోలీసులు తెలిపారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం మున్నెప్పకాలనీలో వున్న సర్వేనెంబర్ 102కు సంబంధించి 1.26 ఎకరాల స్థలంను లేట్ వరదా చిన్నక్రిష్ణమూర్తి కుమారుడు సురజ్‌శ్రీ వద్ద మదనపల్లె పట్టణంకు చెందిన వసంతరెడ్డి, బాబి, అంజి, ప్రకాష్, సుబ్రమణ్యంలు కొనుగోలు చేశారు. అయితే ఈ స్థలంకు సంబంధించి కోర్టులో సివిల్ కేసులు వుండటంతో సురజ్‌శ్రీ కోర్టు నుంచి ఇంజెక్షన్ ఆర్డర్‌ను తెచ్చుకోవటం జరిగిందన్నారు. ఈ స్థలం కొనుగోలు చేసినప్పటి నుంచి తమ ఆధీనంలో వున్న ఈ స్థలంకు ప్రహారీగోడ నిర్మించి, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. అయితే పట్టణంకు చెందిన వరదా రెడ్డిశేఖర్, వరదా విద్యాసాగర్, వరదా, బాలాజీ, వరదా విజయకుమార్, వరదా చంద్రశేఖర్‌లు అర్ధరాత్రి సిసి కెమెరాలు పగలగొట్టి, ప్రహారీగోడను కూల్చీవేశారని బాధితులు రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ యువరాజు తెలిపారు.

## మల్లయ్యకొండలో మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి



తంబళ్లపల్లె, జూన్ 7, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ మహా శివుని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన మల్లయ్య కొండ శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామి వారి పూజలు నిర్వహించి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన కొండలోని గౌరీ మాత ఆలయం, స్వామి వారి పుష్కరిణి, భగీరథి, వీరన్న గెవి, నిచ్చెనకొండ, వెలుగు మల్లమ్మ, ఎలకతీర్థంలో పూజలు నిర్వహించారు. అనంతరం మల్లయ్య కొండ పరిసర ప్రాంతాలను కలియ తిరిగి ఆ ప్రశాంత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మల్లయ్యకొండ చరిత్రలో లేని అభివృద్ధి సాధించడంలో ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల కృషిని కొనియాడారు. భవిష్యత్తులో మల్లయ్య కొండ మరింత అభివృద్ధి చెంది ఈ ప్రాంతంలో మరో శ్రీశైలానికి దీటుగా అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. ఆయన వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

కలికిరి, జూన్ 7, ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతి రావు పూలే వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతులకు మిగిలిన ఖాళీలకు (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ ప్రధానాచార్యులు వై.సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 15 లోపు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు హెచ్‌టీటీపీఎస్://ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ చూడాలన్నారు.

## అభివృద్ధిలో వెనకపడిన రాయలసీమకు ఎక్కువ సంఖ్యలో మంత్రులు ఇవ్వాలి- బలిజ సేన అభ్యర్థన



కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:
ఆంధ్ర రాష్ట్రంలో అరాచక పాలన అందించి సుస్థిరమైన ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులుగా గెలిచిన రాష్ట్ర అధి నాయకత్వానికి ఎమ్మెల్యే మరియు ఎంపీ సోదరులకు మా బలిజ సేన తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నాం. అభివృద్ధిలో బాగా వెనకబడిన రాయలసీమకు రాష్ట్ర ప్రభుత్వంలో కొత్తగా ఏర్పడే మంత్రి వర్గంలో ఎక్కువ మందికి మంత్రులుగా చోటు కల్పించాలని బలిజ సేన అభ్యర్థిస్తోంది బలిజ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి మస్తాన్ రాయలు, రాష్ట్ర కార్యదర్శి గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్‌వీ రమణ, బలిజ సేన కడప జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కేఎస్ నరసింహ, రాష్ట్ర మహిళా కార్యదర్శి రెడ్డిరాణి, రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అనంతరాయలు విలేకరుల సమావేశంలో తెలిపారు. అభివృద్ధి కోరి వైసీపీని దించి రాయలసీమలో మెజార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడంలో పవన్ కల్యాణ్ బలిజలు పెద్దన్న పాత్ర పోషించాలి అన్న పిలుపు మేరకు బలిజ సేన నాయకులు అహర్నిశలు కష్టపడ్డారన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం అరవ శ్రీధర్‌ను గుర్తించి టిక్కెట్ కేటాయించడం ఇక్కడ ఎంతో కరుడు గట్టిన అరాచక శక్తులను ఎదుర్కొని బలిజసేనలు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అనంతరాయలు, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు అబ్బిగారి గోపాల్, రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్షులు సుంకర రవిచంద్ర, బలిజ సేన నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లె ఆశ్రమంలో 34వ ఆరాధన ఉత్సవాలు

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఉప్పరపల్లె గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సద్గురు సమర్థ నారాయణ స్వామి మహరాజ్ వారి 34వ ఆరాధన ఉత్సవాలు జరుగుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా కలశ స్థాపన కార్యక్రమం జరుగుతుందని భకక్తులు పాల్గొని గురు అనుగ్రహం పొందాలని వారు తెలిపారు.

## చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన పబ్బతి దేవదాసు

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 7, ప్రభాతవార్త: ఏపీలో విజయకేతనం ఎగురవేసిన తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుకు అలాగే ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా 6వ సారి గెలుపొందిన నంద్యాల వరదరాజులరెడ్డికి కడప జిల్లా మాజీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పబ్బతి దేవదాసు శుభాకాంక్షలు తెలిపారు. వరదరాజులు రెడ్డికి మంత్రి పదవికి అవకాశం కల్పించాలని రాష్ట్ర సీఎంను ప్రార్థిస్తున్నానన్నారు.

## పుత్తా విజయంతో గండికి పాదయాత్ర



పెండ్లిమర్రి, జూన్ 7, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండలంలోని పుత్తా చైతన్యరెడ్డి విజయంతో కొండూరు సుబ్బరామిరెడ్డి, నాగసుబ్బయ్య, రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండూరు నుంచి గండి వరకు పాదయాత్ర చేశారు. కృష్ణచైతన్యరెడ్డి ఘన విజయంతో పాదయాత్ర చేసినట్లు వారు తెలిపారు. అలాగే వారికి మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, కిశోర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షం రాకతో ఊపందుకున్న ఉపాధి పనులు



తంబళ్లపల్లె, జూన్ 7, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలో తనివి తీరా వర్షాలు కురవడంతో వడి వడిగా ఉపాధి పనులు ఊపందుకున్నాయి. గత మూడు రోజులుగా తంబళ్లపల్లె మండలంలోల ఏపీ డీ ధుబాబు ఆదేశాల మేరకు ఏపీఓ అంజనప్ప సూచనలతో ఉపాధి హామీ ఇంజినీర్ రామన్న మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా మండలంలోని 21 పంచాయతీలలో ఉపాధి పనులు జరగడానికి క్షేత్ర సహాయకుల ద్వారా కూలీలకు పని కల్పిస్తున్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా నీటి నిల్వ కోసం ట్రెంచీలు, ఫారం పాండ్స్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం తంబళ్లపల్లె అటవీ శివార్లలో ఉపాధి హామీ పనులను సంబంధిత అధికారులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు ఇదే రీతిలో జరగడానికి టెక్నికల్ అసిస్టెంట్లు కృషి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా విరివిగా మొక్కల పెంపకం సైతం చేపట్టి సంరక్షణపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తామన్నారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ శంకర, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ




తంబళ్లపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండల కేంద్రం నడిబొడ్డున ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉంచిన పంచాయతీకి చెందిన చెత్త తరలించే ట్రాక్టరు బ్యాటరీ గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. తంబళ్లపల్లె పంచాయతీలో చెత్త తరలించే ట్రాక్టరు డ్రైవరు మనోహర్ మధ్యాహ్నం వరకు చెత్త తరలించి ఎంపీడీవో కార్యాలయంలో ట్రాక్టరు వదిలి వెళ్లాడు. ఉదయాన్నే ట్రాక్టరు చెత్త తరలించడానికి ట్రాక్టర్ స్టార్ట్ చేయగా పని చేయలేదు. డ్రైవరు బ్యాటరీ పరిశీలించగా ట్రాక్టరు బ్యాటరీ దుండగులు చోరీ చేసి అదే స్థానంలో ఆటో బ్యాటరీ అమర్చి వెళ్లారు. చోరీ విషయమై ట్రాక్టరు డ్రైవరు మనోహర్ తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గత ఐదేళ్ల క్రితం ప్రభుత్వం మండలంలోని ప్రతి పంచాయతీకి ఆటో చెత్త వాహనాలు మంజూరు చేశారు. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ వాహనాలు ఉపయోగించకపోవడంతో కొందరు ఆటోలకు చెందిన కొత్త బ్యాటరీలు మొత్తం చోరీకి పాల్పడ్డారు. అప్పట్లో ఎంపీడీవో కార్యాలయం అధికారులు పట్టించుకోకపోవడంతో మరుగున పడిపోయింది. అదే విధంగా రాత్రి వేళల్లో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బెంచీలపై మద్యం సేవించడం జరుగుతున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా ఎంపీడీవో కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.

## అవినీతి రహితం వల్లే అధికారంలోకి మోడీ బిజెపి పట్టణ అధ్యక్షులు రవికుమార్



మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :
అవినీతి రహితం వల్లే మూడవ సారి బిజెపి కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి రావడం జరిగిందని బిజెపి పట్టణ అధ్యక్షులు భర్నేపల్లె రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిజెపి పట్ల ప్రజలకు నమ్మకం ఉండడం వల్లే చారిత్రాత్మక తీర్పును ఇచ్చారన్నారు. ఎన్‌డిఏ పక్షనేతగా మూడవసారి నరేంద్రమోడీ ప్రధానిగా అధికారంలోకి రాబోతున్న సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఐదేళ్ళలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సంక్షేమం, భవిష్యత్తు కోసమే పార్టీ పనిచేస్తోందన్నారు. పేదల సంక్షేమం కోసం గత పదేళ్ళుగా బిజెపి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

## అనర్హులకు సిరికల్చర్ రీలింగ్ యూనిట్లు బివైఎస్ అధ్యక్షులు పునిత్



మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :
అనర్హులకు సిరికల్చర్ రీలింగ్ టెస్టింగ్ యూనిట్లు మంజూరు చేశారని బివైఎస్ అధ్యక్షులు పునిత్ తెలిపారు. శుక్రవారం బహుజన యువసేన ఆధ్వర్యంలో ఆయన సిరికల్చర్ కార్యాలయంలో ఏడి సరోజకు విన్నవించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సిరికల్చర్ రీలింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లు ప్రభుత్వం కేటాయిస్తున్న స్థలాల్లో అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు కేటాయించడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పట్టుపరిశ్రమ అభివృద్ధి చెందుటకు రీలింగ్ యూనిట్లు అర్హత ప్రకారం ప్రాధాన్యత ఇస్తూ కేటాయించడం జరిగిందన్నారు. అయితే అధికారులు ధరఖాస్తులు సక్రమంగా పరిశీలించకుండా అనర్హులకు యూనిట్లును కేటాయించడం జరిగిందన్నారు. అనర్హులకు రీలింగ్ యూనిట్లు కేటాయించకపోతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. గతంలో రీలింగ్ యూనిట్లు మంజూరుపై అధికారులకు ఫిర్యాదులు చేసినా మళ్ళీ అనర్హులకే కేటాయిచండం జరిగిందని తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రవీన్, రామాంజనేయులు, శ్రీనివాసులు, హరీష్, శ్రీనాథ్, వినయ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హందో హమారే బారా సినిమా ప్రదర్శనపై జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఫిర్యాదు



కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త: ఇస్లాంకు, పవిత్రమైన ఖురాన్‌కు వ్యతిరేకంగా నిర్మించిన హందో హమారే బారా అనే హిందీ సినిమాను వెంటనే ప్రదర్శించకుండా నిషేధించాలని వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టరు విజయరామరాజు, జిల్లా అదనపు ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం సంప్రదాయం, సంస్కృతి ముస్లింలు, ముస్లిం మహిళల నిబద్ధత, వారి వ్యక్తిగత జీవితాలను వక్రీకరిస్తూ అన్నుకపూర్ అనే దర్శక నిర్మాత సదరు హిందీ సినిమాను నిర్మించి ముస్లింల మనోభావాలను తీవ్రంగా గాయపరిచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల కానున్న దృష్ట్యా ఆ సినిమా ప్రదర్శన నిలుపుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య యుతంగా సినిమాను నిషేధించే వరకు ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు, ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీఖాన్, ప్రముఖ సంఘ సేవకుడు సలావుద్దీన్, జేఏసీ జిల్లా కన్వీనర్ బాబుభాయ్, మత గురువు అబ్దుల్ రెహమాన్, మైనార్టీ ఫోరం రైట్స్ నేత దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కందికుంట వెంకట ప్రసాద్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### - మేనిఫెస్టో హామీలు అమలుపరచాలి- తొగట వీర క్షత్రియ నాయకులు



కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త: తమ చేనేత కార్మిక వర్గానికి చెందిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు మంత్రి పదవి ఇవ్వాలని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు టీడీపీ అధినేత, కాబోయే సీఎం నారా చంద్రబాబునాయుడును కోరారు. శుక్రవవారం నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ వర్గానికి చెందిన 30 లక్షల మంది ఉన్నారని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో ఏ రాజకీయ పార్టీ తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పారు. హిందూపురంలో బాలకృష్ణ, మంగళగిరిలో నారా లోకేష్ గెలవడానికి తమ వర్గం ఎంతో కృషి చేసిందని చెప్పారు. గంజికుంట వెంకట ప్రసాద్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ మంత్రి పదవి రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగమే ప్రధానమని టీడీపీ ప్రభుత్వం తమ వర్గానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, సుబ్రమణ్యం, సెక్రటరీ మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు వెంకట రమణ, గౌరవాధ్యక్షులు వెంకట స్వామి, బండి కృష్ణయ్య, వెంకట సుబ్బయ్య, లక్ష్మి నారాయణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో కుర్చీలు ఏర్పాటు



మదనపల్లెక్రైం, జూన్ 7 ప్రభాతవార్త :
మదనపల్లె సర్వజన బోధన ఆస్పత్రిలో ఎమ్మెల్యే ఆదేశాలతో విజిటర్స్‌కు కుర్చీలు ఏర్పాటు చేశారు. గురువారం ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే విజిటర్స్ గాలరీలో కుర్చీలు లేకపోవటంపై సిబ్బందిని మందలించారు. వెంటనే కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో శుక్రవారం అధికారులు విజిటర్స్ గాలరీలో కుర్చీలు ఏర్పాటు చేశారు. కుర్చీలు ఏర్పాటు పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## విజ్ఞాన సోపానాలు గ్రంథాలయాలు



సంబేపల్లె, జూన్ 7, ప్రభాతవార్త: విజ్ఞాన సోపానాలు గ్రంథాలయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లె శాఖ గ్రంథాలయంలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మే 15 నుంచి జూన్ 7 వరకు వేసవి శిక్షణ శిబిరాలు సంబేపల్లె శాఖలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గ్రంథాలయాలలోని పుస్తకాలలో ఉన్న ప్రపంచ చరిత్ర అంతా మీ కళ్ల ముందు కనిపిస్తోందని తెలిపారు. ఏటా వేసవిలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ మేధాశక్తిని పెంచేలా సమ్మర్ క్యాంప్ నిర్వహించిన గ్రంథాలయశాఖాధికారి రెడ్డిశేఖర్‌ను ఈ సందర్భంగా అభినందించారు. వ్యాసరచన, డ్రాయింగ్, క్యారమ్స్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రెడ్డిశేఖర్, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, శశికళ, సుశీల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తపై కొడవలితో దాడి

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 7, ప్రభాతవార్త: 19వ వార్డుకు చెందిన సోహల్ అనే వ్యక్తి టీడీపీ నాయకుడు వి.ఎస్.ముక్తియార్‌తో తిరుగుతున్నాడని 19వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి నీలాపురం చాంద్‌బాషా కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. టీడీపీ ప్రభుత్వం వచ్చిందని ఎక్కువ చేయొద్దంటూ ఎర్రగుంట్ల బైపాస్‌లోని సిని హబ్ వద్ద సాహెల్‌పై కొడవలితో చాంద్‌బాషాతో అతని అనుచరులు దాడి చేశారు. స్నేహితులు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు డీఎస్పీ మురళీధర్, సీఐలు శ్రీకాంత్, అబ్దుల్ కరీం, రమణారెడ్డి, వెంకటరమణలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దుంపలగట్టులో "అంగన్‌వాడి పిలుస్తోంది రా" కార్యక్రమం

ఖాజీపేట, జూన్ 07, ప్రభాతవార్త: మైదుకూరు ప్రాజెక్టు పరిధిలో మూడేళ్లు నిండిన పిల్లలందర్ని



అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించి పోషకాహార లోపం నుంచి తప్పించివిద్యావంతులను చేయాలని ఖాజీపేట మండలం దుంపలగట్టు అంగన్‌వాడి టీచర్ గంగావతి పిలుపునిచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీకేంద్రాలలో అర్హులైన బాలబాలికలను చేర్పించడమే లక్ష్యంగా "అంగన్వాడి పిలుస్తోంది రా" కార్యక్రమాన్ని విధ్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి దుంపలగట్టులో ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం ఆరంభ దశలో అంగన్వాడి బడి పిల్లలకు అమ్మఒడి లాంటిదన్నారు. ఆటపాటలతో కూడిన విద్యుతో పాటు పోషక విలువలతోకలిగిన మహ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడికు వచ్చే విధ్యార్థులకు మంచి అలవాట్లు నేర్పి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా పిల్లలఎదుగుదలకు తొలి గురువు అంగన్వాడీ టీచర్ అన్నారు. అంతేకాకుండా గర్భవతులకు, బాలింతలకు సలహాలు, సూచనలు ఇస్తూ పౌష్టికాహారాన్ని అందించి ఆ లోపాన్నినివారించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రయోజనాలను గుర్తించి తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకుదోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడి టీచర్లు, పిల్లలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## స్వీట్లు పంచుకున్న జనసేన కార్యకర్తలు

వీరబల్లి,జూన్07, ప్రభాతవార్త :

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయదుందుబి మ్రోగించిన నేపద్యంలో మండలంలోని జనసేన నాయకుడు పవన్ కుమార్ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పాలిభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు వద్ద కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ ముందుగా ఇంత బారీ సంఖ్యలో అభిమానం చూపిన మండల ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా పేరు పేరునాకృతజ్ఞతలు తెలిపారు. జనసేన పోటీ చేసిన ప్రతి చోట విజయం సాధించిందన్నారు. తమ విజయానికి సహకరించిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఎన్డీఏ కూటమి నాయకులు శ్రీనివాస్, తెలుగు యువత అధ్యక్షుడు వెంకటరమణ,బన్నీ మస్తాన్, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి సాయి రాజు, కూటమి కార్యకర్తలు నాని, దినేష్ సాయి సుధీర్, చిరంజీవి హరీస్‌విష్ణు, హరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లను పరిశీలించిన అధికారులు

వీరబల్లి,జూన్07, ప్రభాతవార్త :

మండలంలోని ఇసుక రీచ్‌లను శుక్రవారం మండల అధికారులు పరిశీలించిరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వీరబల్లి, సోమవరం, మట్లి, రెడ్డివారిపల్లె ల నందు ఇసుక రీచ్‌లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమమంలో ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, పోలీసు ఇన్స్పెక్టర్, గ్రౌండ్ వాటర్ ఏఈ,లు ఉన్నారు.

## సమ్మర్ క్యాంపు లో సద్వినియోగం చేసుకున్న వారికి అభినందరలు : ఎంపీడీఓ

వీరబల్లి,జూన్07, ప్రభాతవార్త :

మండల కేంద్రం నందు గల గ్రంధాలయంలో 29.04.2024 నుండి 07.06.2024 వరకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు లో ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 12.00గంటల వరకు క్యాంపులో హాజరైన 15 మంది విద్యార్థులకు టిపెన్ బాక్సు,పెన్నులు, సరఫరా చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అథిదిగా మండల అభివృద్ధి అధికారి రామచంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇది మంచి అవకాశం అన్నారు. ఇలా ప్రతి విద్యార్థి సమ్మర్ కోచింగ్ క్యాంపు లో పాలు పంచుకుంటే అనేక విషయాలు తెలుసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంధాలయ వేసవి శిక్షణా శిబిరం

గాలివీడు, జూన్ 7(ప్రభాతవార్త):



మే 15న ప్రారంభించిన గ్రంధాలయ వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసినట్లు లైబ్రేరియన్ రామచంద్రానాయక్ పేర్కొన్నారు. వేసవి శిక్షణలో భాగంగా హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ, కథలు చదవడం, చిత్రలేఖనం, మెడిటేషన్, తెలుగు పద్యాలాపానపై తరగతులు, నీతికథలు, జాతీయ నాయకులజీవితచరిత్రలు,క్విజ్‌పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాలను పరిశీలించిన డిడి

లక్కిరెడ్డిపల్లె,జూన్ 7,ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లెలలోని ఎస్సీ బాలురు,బాలికల వసతి గృహాలను శుక్రవారం సాంఘిక సంక్షేమశాఖ ఇన్చార్జీ డిప్యూటి డైరెక్టర్ రామసబ్బయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న వసతిగృహాలు శిథిలావ్యవస్థలో ఉన్నాయని తొందరగా కూలే స్థితిలో ఉన్నాయని ఈ వసతిగృహాంతో పిల్లలు సక్రమంగా ఉండడం లేదని అందుకు వేరే కొత్త బిల్డింగ్లోకి మార్చేందుకు ఉన్నాతాధికారులకు నివేదికలు పంపుతున్నట్లు ఆయన తెలిపారు.2024 విద్యా సంవత్సరం నుండి కొత్త విదానాలు మార్పులు తెస్తామని ఆయన తెలియజేశారు.కొత్త మెను ఉంటుందని యూ నోటుపుస్తకాలు విద్యా సమాగ్రి అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డన్లు,శ్రీనివాసులు,రమేష్,సావిత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం - ఏఈ చలపతి



చిట్వేలి, జూన్ 7, ప్రభాతవార్త: చిట్వేలి సబ్ స్టేషన్ 33/11కేవీ మరమ్మతులు, అడ్డుగా ఉన్న చోట్లు తొలగింపు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు ఏఈ చలపతి పేర్కొన్నారు. చిట్వేలి, కస్తూరవారిపల్లి, భాకరాపురం సంబంధిత సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఇబ్బందిని గమనించి తమకు సహకరించాలని ఏఈ చలపతి కోరారు.

## హిందూ యువతి, ముస్లిం పురుషుడు చేసుకున్న వివాహం చెల్లదు (ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం కూడా చెల్లనేరదు) - మధ్యప్రదేశ్ హై కోర్టు సంచలనాత్మక తీర్పు

బద్వేలు లీగల్, జూన్ 07 ప్రభాతవార్త : హిందూ యువతి, ముస్లిం పురుషుడు కలిసి చేసుకున్న వివాహము ముస్లిం వ్యక్తిగత చట్ట ప్రకారమున్నూ, ప్రత్యేక వివాహ చట్ట ప్రకారమున్నూ కూడా చెల్లనేరదని మతాంతర వివాహాన్ని నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవడం కుదరని మధ్యప్రదేశ్ హై కోర్టు ఇటీవల వెలువరించిన సంచలనాత్మక తీర్పులో స్పష్టం చేసింది. ప్రత్యేక వివాహం కోసం పోలీసు రక్షణలో ఓ జంట చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించినది. వివరాలలోకి వెళితే... మధ్యప్రదేశ్‌కు చెందిన ముస్లిం వ్యక్తి ఒక హిందూ మహిళ వివాహం చేసుకోవాలని భావించి తమ తమ మతాలను వదులుకోకుండా కొనసాగించాలని నిర్ణయించుకుని, దీంతో తమకు పోలీసు రక్షణ కల్పించాలంటూ మరియు ప్రత్యేక వివాహ చట్టం (స్పెషల్ మ్యారేజ్) ప్రకారం పెళ్లి చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి గుర్పాల్ సింగ్ అహ్లూ వాలియా నేతృత్వంలోని ధర్మాసనం ఇరువర్గాల వాదనలను విని ముస్లిం పురుషుడు, హిందూ మహిళ కలిసి ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం వివాహం చేసుకున్నప్పటికీ ముస్లిం వ్యక్తిగత చట్టం ప్రకారం ఆ వివాహం చెల్లనేరదని స్పష్టం చేస్తూ ప్రత్యేక వివాహానికి అనుమతిని తిరస్కరిస్తూ మే నెల 27వ తేదీన ఆ మేరకు తీర్పును వెలువరించింది. కనుక యువతీ యువకులు మతాంతర వివాహములు చేసుకొనుటలో తగు జాగరూకతను పాటిస్తూ వ్యక్తిగత, నైతిక విలువలకు ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని వారికి కలుగబోవు సంతానము యొక్క శ్రేయస్సును కూడా దృష్టిలో వుంచుకుని పెద్దల సలహా మేరకు సాధ్యమైనంత వరకూ మాతృ మతంలోనే వివాహము చేసుకొనుట యుక్తమని పలువురు మేధావుల ఉవాచ.

## ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమం కోసం కొత్త ప్రభుత్వం సహకరించాలి

లక్కిరెడ్డిపల్లె,జూన్ 7,ప్రభాతవార్త:



ఉద్యోగ ఉపాధ్యాయులు గత ప్రభుత్వంలో చాల సమస్యలు ఎదుర్కొన్నారని తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమం కోసం సహకరించి సమస్యలు పరిష్కరించాలని మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి శుక్రవారం విజయవాడలో టిడిపి నేషనల్ పొలిటికల్ సెక్రేటరీ టిజి జనార్దన్ ను కలిసి పుష్పగుచ్ఛం నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయలు సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు

## ప్రజలు శాంతియుతంగా జీవించేందుకు కృషి చేయాలి - శాంతి సంఘం నాయకులతో కడప వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తరువాత ప్రజలు శాంతియుతంగా జీవించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని కడప వన్‌టౌన్ పీఎస్‌లో శాంతి సంఘం నాయకకులతో సీఐ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కడప నగరంలో ప్రజలు ఎలాంటి మతపరమైన విద్వేషాలకు గురికాకుండా అల్లర్లకు తావీయకుండా శాంతియుత వాతావరణంలో జీవించేందుకు వివిధ మతాల పెద్దలు తమ వంతుగా ప్రజలకు ఉద్భోద చేయాలని సీఐ సూచించారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడడానికి ప్రయత్నించినా, ప్రజల శాంతి యువత జీవనానికి భంగం వాటిల్లేలా కుట్రలు పన్నినా అలాంటి వారి సమాచారం తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకకు ఎవరైనా పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగస్వామి, మధుసూదన్‌రెడ్డి, శాంతి సంఘం నాయకులు అమీర్‌బాబు, నజీర్ అహ్మద్, సలావుద్దీన్, షామీర్, భాస్కర్‌రెడ్డి, అబ్రహాం, విజయ్ భట్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మూత్ర సమస్యలకు శలభాసనం

**శలభ అంటే మిడత. ఈ ఆసనం మిడత, గొల్లభామనే పోలి ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేసి ట్యాక్సిన్లను బయటకు పంపించే కిడ్నీలు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి.** ఎండవేడికి ఎంత నీరు తాగినా ఒంట్లోని నీరంతా ఆవిరైపోవడంతో ఎన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్నా వృథాగానే పోతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు ఈ వేసవిలో మూత్ర సమస్యల బారినపడుతుంటారు. దీనినుంచి బయటపడేందుకు ఒకసారి 'శలభాసనం' ప్రయత్నించి చూడండి. ముందుగా బోర్లా పడుకోవాలి. రెండు చేతులను ఫొటోలో చూపిన మాదిరిగా తొడల కిందకి వచ్చేలా నేలమీద ఆనించాలి. శ్వాస వదులుతూ గడ్డం నేలకు తాకేలా చూసుకోవాలి. రెండుకాళ్లూ పైకి పెట్టి ఇరవై సెకన్లపాటు గాల్లో ఉంచాలి. ఈ భంగిమలో శరీరం బరువు మొత్తం పొత్తికడుపు, బొడ్డు భాగాల్లో పడేలా చూసుకోవాలి. రోజుకి ఇలా మూడుసార్లు చేయాలి. దీంతోపాటు సాత్విక ఆహారాన్ని తీసుకుంటూ, వ్యాయామం తగినంత నిద్ర ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్ ఎక్కువ ఉండే.. బాదం, పప్పు ధాన్యాలు, పీచు పదార్థాం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండే పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ ఆసనం వేయడం వల్ల వెన్నెము బలంగా మారుతుంది. డెలివరీ అనంతరం సాగిన పొట్ట తుగ్గుతుంద. నెలసరి,గర్భాయశయం



ఉంచాలి.

## ఒకేసారి రెండు పనులు



ఆదివారం వచ్చిందంటే పని ఎక్కువ ఉంటుంది. కానీ ఉన్నవి రెండు చేతులే కదా! ఎంత వేగంగా చేసినా సమయానికి వంట పూర్తవుతుందో లేదోననే టెన్షన్ ఉంటుంది. ఆ బాధ లేకుండా చేస్తుందీ ట్విన్ వెజిటబుల్ చాపర్ అండ్ బ్లెండర్. పెద్దమొత్తంలో ఉల్లిపాయలు కోయాలన్నా, పిండి కలపాలన్నా.. ఈ పరికరం ఉంటే చాలు. ఒకేసారి చకచకా చేసేయొచ్చు. సమయం ఎక్కువ పట్టదు. పని తేలిక, దాన్ని శుభ్రం చేయడమూ తేలిక. □




## మామిడి మటన్ కర్రీ



**కావాల్సినవి :** మామిడికాయ-ఒకటి, ఎముకల్లేని మటన్-అరకేజీ, ఆమ్‌చూర్‌పొడి- టీస్పూన్, పెరుగు-ముప్పావుకప్పు, పసుపు-టీస్పూన్, నూనె-నాలుగు టేబుల్ స్పూన్లు, ఆవాలు-టీస్పూన్, జీలకర్ర- టీస్పూన్, కరివేపాకు రెబ్బలు-పది, లవంగాలు-అయిదు, దాల్చిన చెక్క-చిన్నముక్క, పెద్ద ఉల్లిపాయలు-రెండు, అల్లం పేస్టు- టేబుల్‌స్పూన్, ధనియాల పొడి-టేబుల్‌స్పూన్, కారం-టేబుల్‌స్పూన్, గరంమసాలా-టీస్పూన్, ఉప్పు-తగినంత.

**తయారీ :** మటన్ ముక్కలకు పెరుగు, ఆమ్‌చూర్‌పొడి, పసుపు పట్టించి ఫ్రిజ్‌లోపెట్టాలి. మందపాటి గిన్నెలో నూనె పోసి వేడిచేసి ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, లవంగాలు, దాల్చినచెక్క వేయాలి. ఆవాలు చిటపటలాడాక ఉల్లిపాయలు వేసి గోధుమ రంగులోకి వచ్చేంతవరకు వేయించాలి. ఇప్పుడు మటన్ ముక్కలు, అల్లం పేస్టు వేయాలి. స్టవ్ మంట బాగా పెంచి బాగా వేయించాలి. తర్వాత ధనియాల పొడి, కారం, గరంమసాలా పొడి, మామిడికాయ ముక్కలు వేయాలి. వీటిని బాగా కలుపుతూ కొన్ని నిమిషాలు వేయించాలి. తర్వాత రెండు కప్పుల నీళ్లు పోసి మరిగించాలి. ఇప్పుడు మంట తగ్గించి, మూత పెట్టి అరగంటపాటు లేదా మటన్ ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించాలి. ఉప్పువేసి సన్నటి మంట మీద కూడ దగ్గరకు అయ్యేంతవరకు ఉంచాలి.

ఈ కూర అన్నం చపాతీల్లోకి బాగుంటుంది.

## మామిడి రొయ్యల వేపుడు

**కావాల్సినవి :** రొయ్యలు-అరకేజీ, తురిమిన మామిడికా-ఒకటి,ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-నాలుగు, కారం-రెండు టేబుల్‌స్పూన్లు, గరంమసాలా పొడి-టీస్పూన్, ధనియాల పొడిటీస్పూన్, పసుపు-టీస్పూన్, నూనె-మూడు టేబుల్ స్పూన్లు,ఉప్పు- సరిపడా.

**తయారీ :** రొయ్యలను శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేసి గోధుమ రంగులోకి వచ్చేంత వరకు వేయించాలి. ఇప్పుడు రొయ్యలు వేసి ఎర్రగా వేయించాలి. తర్వాత పసుపు, కారం, ధనియాల పొడి, గరంమసాలా వేసి కాసేపు వేయించాలి. ఇందులో మామిడికాయ తురుము వేసి బాగా కలపి పావుగంట సేపు ఉడికించాలి లేదా నూనె పైకి తేలేంతవరకు ఉంచాలి.

## మామిడి చికెన్ కూర

**కావాల్సినవి :** స్కిన్‌లెస్ చికెన్-కేజీ, ఉడికించిన మామిడికా గుజ్జు-కప్పు, పసుపు-టీస్పూన్, కారం-రెండు టేబుల్‌స్పూన్లు, ధనియాల పొడి6టీస్పూన్, జీలకర్ర పొడి టీస్పూన్, నూనె-నాలుగు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి-ఆరు, చిన్న ముక్కలుగా కోసిన ఉల్లిపాయలు-రెండు, అల్లం వెల్లుల్లి పేస్టు- టేబుల్ స్పూన్, గరంమసాలా పొడి- టీస్పూన్, ఆమ్‌చూర్ పొడి-టీస్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తురుము-టేబుల్‌స్పూన్.

**తయారీ :** గిన్నెలో మామిడికాయ గుజ్జు, పసుపు, కారం, జీలకర్ర, ధనియాల పొడి, గరంమసాలా పొడి, టేబుల్ స్పూన్ నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చికెన్ ముక్కలకు బాగా పట్టించి రెండు గంటలపాటు పక్కన పెట్టాలి. మందపాటి గిన్నెలో మిగిలిన నూనె పోసి వేడిచేసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి రంగు మారేంతవరకు వేయించాలి. తర్వాత అల్లంవెల్లులి పేస్టు, మసాలా పట్టించిన చికెన్ వేసి మూతపెట్టి మధ్యస్థంగా ఉండే మంట ఈద పది నిమిసాల పాటు ఉడికించాలి. ఇప్పుడు అరకప్పు నీళ్లు పోసి ఇరవై నిమిషాల పాటు ఉడికించి నూనెపైకి తేలిన తర్వాత స్టవ్ కట్టేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి.

అన్నం చపాతీల్లోకి ఈ కూర చాలా బాగుంటుంది.

## పెసర మామిడి పచ్చడి

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-ముప్పావు కప్పు, పెసరపప్పు-అరకప్పు, ఎండుమిర్చి-ఎనిమిది, జీలకర్ర-టీస్పూన్, బెల్లం-అర టీస్పూన్, ఉప్పు తగినంత.

తాలింపు కోసం: ఆవాలు-అర టీస్పూన్, మినపప్పు-అర టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఇంగువ - చిటికెడు, కరివేపాకురెబ్బ- ఒకటి, నూనె టేబుల్ స్పూన్.

**తయారీ :** పెసరపప్పును తక్కువ మంట మీద ఎర్రగా వేయించి చల్లార్చుకోవాలి. అలాగే జీలకర్ర, ఎండుమిర్చిలను కూడా వేయించి,చల్లార్చాలి. ఇప్పుడు పెసరపప్పు; జీలకర్ర, ఎండుమిర్చిలను మిక్సీలో వేసి పొడి చేయాలి. తర్వాత మామిడికాయ ముక్కలు, ఉప్పు, బెల్లం వేసి కొద్దిగా నీళ్లు పోసి మిశ్రమంలా తయారుచేసుకుని పక్కన పెట్టాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసి ఆవాలు, మినపప్పు వేసి కాస్త వేగాక ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి కొనినన సెకన్లపాటు వేయించి స్టవ్ కట్టేయాలి. ఈ తాలింపును పచ్చడిలో వేయాలి. ఈ మామిడికాయ, పెసర పచ్చడి అన్నం, రోటీల్లోకే కాకుండా దోసెల్లోకీ బాగుంటుంది. □



# నెల్లూరు ఎమ్మెల్యే నారాయణను కలిసిన టీడీపీ నాయకులు రాంబాబు





బద్వేలు అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త : 2024 సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నారాయణనుశుక్రవారం బద్వేలు టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు, ఆయన సోదరుడు వెంకటరమణలు నెల్లూరులోని ఆయనస్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కొంకులరాంబాబు మాట్లాడుతూ నెల్లూరు 30 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేని విదంగా నేటి సార్వత్రిక ఎన్నికలలో72 వేల పైబడి ఓట్లతో భారీ మెజార్టీతో పొంగూరు నారాయణ గెలవడం ఎంతో సంతోషకరమన్నారు.గత చంద్రబాబు పరిపాలనలో మంత్రిగా పనిచేసిన నారాయణ ప్రజలకు అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందించిన నేపథ్యంలోప్రజలు మరోసారి నారాయణకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారన్నారు. ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మెరుగైనసంక్షేమాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, కేశవ, హరిహరరావు తదితరులు

## 101 టెంకాయలు కొట్టి దర్గా వద్ద

# మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

బద్వేలు అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త : చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా భారీ మెజార్టీతో గెలవాలని ముందుగామొక్కుకున్న 13వ వార్డు టీడీపీ కార్యకర్త హుసేన్‌పీరా తన మొక్కును చెల్లిస్తూ శుక్రవారం 13వ వార్డులోని మహబూబ్‌సుబాని స్వామి దర్గా వద్ద 101 టెంకాయలు కొట్టి తన మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథిగావిచ్చేసిన ఏపీ మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ షేక్‌మహబూబ్‌బాష (బిగ్‌బాస్) ఎస్ఎంఆర్ -2 చికెన్ సెంటర్ సయ్యద్‌ఖాజా, అడ్వకేట్ నరసింహ, కాత్రాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూలేనివిధంగా టీడీపీ, జనసేన, బీజేపీకూటమి అత్యధిక మెజార్టీతో గెలవడం అభినందనీయమన్నారు. గత 5 సంవత్సరాలుగా వైసీపీ పాలనలో ప్రజలు పలుఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి



చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమనిరాబోయే రోజులలో ఇందుకు తగ్గట్లుగా చంద్రబాబు,లోకేష్, పవన్ కళ్యాణ్‌లు అడుగులు వేయడం ఖాయమన్నారు. ఈఅనంతరం కేక్ కట్‌చేసి వార్డులో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో పలువురు టీడీపీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా కనకదుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త : బద్వేలు పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో కనకదుర్గమ్మ ఆలయంలో జేష్టమాసం పురస్కరించుకుని శుక్రవారం ఆలయ పూజారి ప్రదీప్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారు జామునుంచే ప్రత్యేక పూజలు,కుంకుమార్చన నిర్వహించారు. తెల్లవారుజామునుంచే పలువురు మహిళలు భక్తి,శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకునికాయ కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకుఆలయ కమిటి సభ్యులు మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, ఊరిబిండిఅశోక్‌కమార్, దర్శి సుబ్బరాజా, బీరం రవిశంకర్ రెడ్డి తో పాటు పలువురు కమిటి సభ్యులకు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు.

## రాయచోటిపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశాం



లక్కిరెడ్డిపల్లె, జూన్ 7,ప్రభాతవార్త: రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశామని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లె లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం షఫీ నాయక్,షేక్ ఆరీపుల్లా ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లెలో లక్ష్మణరెడ్డికి టపాసులతో ఘనస్వాగతం పలికి రోడ్డు ర్యాలీ నిర్వహించి టిడిపి అభిమానుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.గ్రామాల వారిగా కార్యకర్తలు పరిచయాలు చేసుకొని ఫ జమాలతో సన్మానాలు,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా లక్ష్మన్ రెడ్డి మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంతో ఆదరించారని ఆయన అభినందించారు.లక్కిరెడ్డిపల్లెను అన్ని విదాల అభివృద్ధి చేస్తాం రోడ్డు,పక్కాభవనాలు,డ్రైనేజి సమస్యలు వంద రోజుల్లో పరిష్కరిస్తామన్నారు.వైసీపీ పరిపాలనలలో ఇబ్బందులు పడ్డ ప్రతి కార్యకర్తకు అండగా నిలసి వారి సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు.లక్కిరెడ్డిపల్లె,రామాపురం,గాలివీడు మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని విదాల ఆదుకుంటామన్నారు.లక్కిరెడ్డిపల్లెలో నెలకోకసారి కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యకర్తలకు తోడుగా అండగా నాలుస్తాన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పీర్ల సీనియర్ నాయకులు ఎర్రగుడి చంద్రశేఖరరెడ్డి,ఏ కాంట్రాక్టర్ పాపయ్య సిద్దక వెంకటరామిరెడ్డి,మండల యువనాయకుడ మాజీ ఎంపిటిసి మధన్మోహన్ రాజంపేట డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షఫీనాయక్.బాలక్రిష్ణారెడ్డి,వెంకటరామరాజు,కావలి ఆంజనేయులు,సుదర్శన్బాబు,ఇక్తార్ మసూద్.దేవనాథరెడ్డి,చలపతినాయుడు

## జిల్లాపరిషత్ చైర్మన్ పదవికి ఆకేపాటి రాజీనామా

రాజంపేట అర్బన్, జూన్7 ప్రభాతవార్త

ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం కడప కలెక్టర్ విజయరామరాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. శాసన సభ్యునిగా ఎన్నికైన నేపథ్యంలో అమర్నారెడ్డి జెడ్పీ చైర్మన్ పదవిని వదులుకున్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని గురువారం కలిసి తెలియజేశారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రూ.1,76,000 సహాయం

### : ఆపదలో ఉన్న యాదవులకు చేయూతనందించడమే లక్ష్యం

### : యాదవ సంఘం అద్యక్షులు బుర్రి రాజా యాదవ్



బద్వేలు అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త : ఆపదలో ఉన్న యాదవులకు చేయూతనందించడమే లక్ష్యంతో కృషిచేస్తున్నామని బద్వేలు యాదవ సంఘం అద్యక్షులు బుర్రి రాజా యాదవ్ అన్నారు. బద్వేలు పట్టణం విద్యానగర్‌కు చెందిన దుగ్గినేనిరాజు గత నెలలో పోరుమామిళ్లకు వెళ్తున్న సమయంలో తన మోటారు బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొనడంతోరాజు తలకు బలమైన గాయం అయ్యింది. వెంటనే రాజుకు కడపలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు.రాజు కోమాలోకి వెళ్లడంతో వైద్యం ఖర్చుల కోసం సుమారు రూ.5లక్షలు కావడంతో ఆ కుటుంబం నిరుపేదకుటుంబం అయిన సందర్భంగా కువైట్ యాదవ సంఘం సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది. కువైట్ యాదవ్‌సంఘం ఆధ్వర్యంలో చల్లా బాబు ఆధ్వర్యంలో 50వేలు , అలాగే కువైట్‌లో పనిచేస్తున్న పలువురు యాదవుల సహకారంతోరూ.50వేలు అందించారు. బద్వేలు యాదవ సంఘం అద్యక్షులు బుర్రి రాజా యాదవ్ ఆధ్వర్యంలో 76వేలుమొత్తం 1,76,000లు వారి కుటుంబానికి అందించినట్లు తెలిపారు.కష్టాలలోఉన్న యాదవుల కుటుంబాలకు ఎల్లవేళలాఅందుబాటులో ఉంటామని, ఇప్పటికే అనేక మంది కుటుంబాలకు యాదవ సంఘం తరపున చేయూతనివ్వడం జరిగిందన్నారు.

## ఎన్టీఆర్ కూడలిలో విజయోత్సవ సంబరాలు

### - ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం



కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త: తెదేపా ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో కడప నగరంలో ఆ ఎపార్టీ నాయకులు శుక్రవారం ఎన్టీఆర్ కూడలిలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డిలు క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రభంజనం తిరిగి వచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి అక్రమ అరెస్టులతో జైళ్లకు పంపి భయపెట్టారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నియంత పాలనకు తావు ఉండదని సైకో పాలన అంతానికి ప్రజలు నడుం బిగించి ఎన్నికల్లో చావగొట్టి పాతాళానికి తొక్కేశారని చెప్పారు. కడపలో రెడ్డప్ప గారి మాధవి గెలుపు అభివృద్ధికి మలుపు అన్నారు. టీడీపీకి ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు పాదాభివందనం చేస్తున్నామన్నారు.

## తెదేపా అధినేతను కలిసిన నల్లారి

పీలేరు, జూన్ 07 ప్రభాతవార్తః

కాబోయే ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయనేత నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర రాజధాని అమరావతిలో పీలేరు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో పాటు

ఆయన కుమారుడు నల్లారి అమరనాథరెడ్డితో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పరిపాలన అందించడంతో తెదేపా

ముందుంటదని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలపై అన్ని విధాల పోరాడేందుకు కషిచేయాలని ఆయన సూచించినట్లు కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## 9న ఎస్‌కేఆర్ ఆసుపత్రి నందు ఉచిత గుండె వైద్యశిబిరం

పీలేరు, జూన్ 07 ప్రభాతవార్తః పట్టణంలోని ఎస్‌కేఆర్‌ఆసుపత్రి నందు 9వ తేదీ ఆదివారం ఉచిత గుండెవైద్యశిబిరం ఏర్పాటుచేసినట్లు పట్టణంలోని ప్రముఖ వైద్యులు ఎస్‌కేఆర్ ఆసుపత్రి అధినేత డాక్టర్

ఎస్‌కేఎం.బాషా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గుండెజబ్బుతో మరణించిన తన సోదరుడు ఎస్.కె. బాషా జ్ఞాపకార్థం ఈ ఉచిత గుండెవైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మదనపల్లెలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.ఆర్.బాషా ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్యశిబిరంలో రోగులకు బీపీ, షుగర్‌పరీక్షలు లిపిడ్ ప్రొఫైల్ , బ్లడ్‌కౌంట్, ఈసీజీ, 2డీ ఎకో ఇదివరకే గుండె జబ్బులు ఉన్నవారికి సలహాలు సూచనలు చేయనున్నట్లు ఆయన వివరించారు. 9వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహించబడునని కోరారు. పరిసర ప్రాంత ప్రజలు ఈఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరెన్ని వివరాలకు 6305259660 సంప్రదించాలని కోరారు.

## నారా ... నల్లారి... విజయం శుభశూచకం

పీలేరు, జూన్ 07 ప్రభాతవార్తః

ఆంధ్రప్రదేశ్ పురోభివద్ధికి బీజం వేయాలని యువనాయకులు నారాలోకేష్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరన్‌కుమార్‌రెడ్డి సోదరులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పీలేరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎవరికి రానీ అత్యధిక మెజారిటీతో తెదేపా ఎమ్మెల్యేగా గెలుపొందడం అటు రాష్ట్రానికి ఇటు పీలేరు నియోజకవర్గానికి శుభసూచకం అని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు ధరణిహోటల్ సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ పీలేరు నియోజకవర్గంలో ప్రవేశించినప్పటి నుంచి నియోజకవర్గం విడిచి వెల్లేవరకు తెదేపా అబిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకడం అప్పటికే విజయ ఢంకా మోగించినట్లు అర్థమైందని అదేవిధంగా నవ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు మరోసారి అత్యధిక మెజారిటీతో నారా... నల్లారి.. లు గెలుపొందడం పార్టీకి శుభసూచకమని ఆయన కొనియాడారు. ఈసమావేశంలో ప్రముఖ న్యాయవాధి రాంప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప స్టీల్‌ప్లాంటు ఏర్పాటయ్యేనా?



వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త ః

రాష్ట్ర విభజన సందర్భంగా ప్రకటించిన కడప జిల్లాలో స్టీల్‌ప్లాంటు ఇప్పటికైనా ఏర్పాటయ్యేనా? అని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంగట్లో ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుంది కడప జిల్లాలోని నిరుద్యోగ యువత పరిస్థితి అన్నారు. జిఆల్లలో నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న సత్సంకల్పంతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2014లో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంటును మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చివుంటే ఈపాటికి పూర్తయి ఉండేదన్నారు. స్టీల్‌ప్లాంటుకు కావల్సిన అన్ని హంగులు జిల్లాలో ఉన్నాయన్నారు. గండికోట, మైలవరం, బ్రహ్మంసాగర్, సోమశిల రిజర్వాయర్లు, అలాగే ముద్దనూరు రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, రవాణాకు సంబంధించి రోడ్లు, రైలు, విమాన, జల మార్గాలు ఉన్నాయని తెలిపారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయని, బీజేపీకి సొంతంగా మెజార్టీ లేదన్నారు. తెదేపాపై ఆధారపడి మనుగడ సాధించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్టీల్ ప్లాంటు ఏర ఆపటు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉందన్నారు.

## వేంపల్లెలో ముగిసిన లైబ్రరీ సమ్మర్‌క్యాంప్

వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త ః వేంపల్లెలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి వనజాకుమారి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మర్‌క్యాంప్ శుక్రవారంతో ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 15 నుండి జూన్ 7వ తేదీ వరకు ఈ సమ్మర్‌క్యాంప్‌ను నిర్వహించారు. అనంతరం శుక్రవారం ఉదయం సమ్మర్‌క్యాంప్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులకు గ్రంథాలయాల విశిష్టత గురించి వివరించారు. సెలవు రోజుల్లో ఇక్కడకు వచ్చి పుస్తక పఠన చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి గ్రంథాల యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. గెలుపొం దిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవిరెడ్డికి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడి శుభాకాంక్షలు



వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త ః

కడప ఎమ్మెల్యేగా మాధవిరెడ్డి గెలుపొందడం అభినందనీయమని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు అన్నారు. శుక్రవారం కడపలో ఉన్న ఆమెను ప్రసాదరావు కలిసి అభినందనలు తెలిపారు. సీఎంగా బాధ్యతలు చేపట్టే చంద్రబాబునాయుడు దృష్టికి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించి వాటి ద్వారా సంక్షేమ పథకాలు మంజూరు చేయడంతో పాటు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# ప్రజా తీర్పును శిరసావహిస్తా-గెలుపొందిన వరదకు శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జూన్ 07, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని ప్రొద్దుటూరునియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజుల రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలోఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సర్వసాధారణమని తెలుగుదేశం పార్టీ అధినేత ఇచ్చిన హామీలను నమ్మి ఆ పార్టీని గెలిపించి ఉండవచ్చు అనితెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సుమారు120కోట్లతో ప్రజలకు మౌళిక వసతులు, రోడ్లు కాలువలు పూర్తి చేశామని, 150కోట్లతో అభివృద్ధి పద్దతి కింద సమస్యను అధిగమించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వనిధుల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 200కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అయినా చంద్రబాబు ఇచ్చినహామీలను నమ్మి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారన్నారు. అయినా ఒక్కసారి ఓటమిపాలైతేనే ప్రజలను నిందించ దలుచుకోలేదన్నారు. ఇప్పటికే రెండుసార్లు ప్రజలుతనను ఎమ్మెల్యేగా గెలిపించారని వారి రుణం తీర్చుకోలేనిది అన్నారు. గెలిచిన ఓడినా ప్రజా ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం అలసత్వం వహిస్తే ప్రజాగొంతుకై నిలుస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఏడాది కాలం సమయంఇస్తామని అన్నారు. ఒకవేళ అప్పటికి హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజల గొంతుకై తాను ప్రజా పోరాటం చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో తనకు83వేల మంది ఓటర్లు ఓటు వేశారని వారికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన దశాబ్ద కాలంలో పట్టణంలోని వ్యాపారస్థులకు, ఉద్యోగులకు సహకరిస్తూ ప్రతి ఒక్కరిని గౌరవించాలని ఎవరిని ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో సంఘటనలుచోటు చేసుకుంటున్నాయని ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు అలాంటి పరిస్థితి లేదని భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండాపోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న రోజులలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మనమంతా తిరిగి కృషి చేస్తామనితెలిపారు. ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే సంయమనం పాటించాలని వైసీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించాలనిఆయన కోరారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైసీపీ మండల

కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డిలు పాల్గొన్నారు.